http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 14 ఏప్రిల్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### అనకాపల్లి బాణసంచా ప్రమాదంపై

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం

8 మంది మృతి... ఏడుగురికి తీవ్ర గాయాలు..

ఇద్దరి పరిస్థితి విషమం



వివరాలు 2లో

## ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ ప్రకటన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంగా ఉన్నారని ఆయన వైద్యుడు వెల్లడించారు. 78 ఏళ్ల వయసులో ఉన్న ట్రంప్ తాజాగా వార్షిక వైద్య పరీక్షలు చేయించుకున్నారు.మేరీలాండ్‌లోని వాల్టర్ రీడ్ జాతీయ సైనిక వైద్య కేంద్రంలో ట్రంప్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఫలితాలను శ్వేతసౌధం విడుదల చేసింది. అధ్యక్షుడిగా, కమాండర్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని నేవీ కెప్టెన్ డాక్టర్ షాన్ బార్బబెల్లా తెలిపారు. ట్రంప్ చురుకైన జీవనశైలి ఆయన ఆరోగ్యానికి దోహదం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా 2020లో నిర్వహించిన వైద్య పరీక్షలతో పోలిస్తే ట్రంప్ 20 పౌన్లు బరువు తగ్గినట్లు వైద్యుడు

### బాణసంచా పేలి ఆరుగురి మృతిపై

# సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- ఆరుగురి దుర్మరణం
- వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో ఫోన్ లో మాట్లాడిన చంద్రబాబు
- ఎప్పటికప్పుడు తనకు నివేదిస్తుండాలని ఆదేశాలు



అగ్నిధారన్యూస్

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో సీఎం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.
అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి ప్రజలకు

# అంకితం చేస్తా

- మంత్రి నారా లోకేశ్

ఎర్రబాలెంలో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమం

పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

రెండో కేబినెట్ సమావేశంలోనే వంద పడకల

ఆసుపత్రిని మంజూరు చేయించినట్టు వెల్లడి



అగ్నిధారన్యూస్

మంగళగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపడమే తన ధ్యేయమని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, రెండో కేబినెట్ సమావేశంలోనే మంగళగిరికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించి, శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రానున్న 365 రోజుల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.ఆదివారం మధ్యాహ్నం మంగళగిరి నియోజకవర్గం ఎర్రబాలెంలో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి డ్రైవర్స్ కాలనీ, సలాం సెంటర్, ఉండవల్లి సెంటర్, సీతానగరం, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన 354 మందికి మంత్రి లోకేశ్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగళగిరి అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

-మిగతా 2లో

## భూమన..నోటి దురద తగ్గించుకో లేకుంటే తాటతీస్తా

దేవుడికే శఠగోపం పెట్టిన చరిత్ర నీది.. దోచుకున్నది చాలదాలి.కరోనా వైరస్ కంటే ప్రమాదం నీ ప్రవర్తన

పిచ్చిప్రాలాపనలు చాలు..లేకుంటే రోగానికి మందేస్తాం...నీ నీచ రాజీయాలకు తితిదే దొరికిందా...ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొడితే తీవ్ర చర్యలు

గోవుల సహజ మృతిని రాజకీయం చేయొద్దు... భూమనకు మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక

వివరాలు 2లో

### ఒకసారి మోసపోతే మోసగాడి తప్పు...
### పదే పదే మోసపోతే...

## అది మన తప్పే: కేటీఆర్

మల్కాజిగిరిలో కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం

కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు

తప్పుడు హామీలతో ప్రజల జీవితాలను

సంక్షోభంలోకి నెట్టారని ఆగ్రహం



వివరాలు 2లో

### కుమార్తెను నరబలి ఇచ్చిన
### తల్లికి మరణశిక్ష .... సూర్యాపేట కోర్టు

## సంచలన తీర్పు

2021లో దారుణ ఘటన

సర్పదోషం పోగొట్టుకునేందుకు కన్నబిడ్డనే బలి

గతంలో భర్తపై తూకం రాయితో దాడి

అరుదైన కేసుగా భావించి మరణశిక్ష విధించిన న్యాయస్థానం



వివరాలు 2లో

## నాకు మంత్రి పదవి పక్కా...
## కానీ కొందరు...!

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

త్వరలో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి

పదవి గ్యారంటీ అంటూ ప్రచారం



వివరాలు 2లో

# కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లికి మరణశిక్ష .... సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు

-మొదటి పేజి తరువాయి

సూర్యాపేట కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. 2021లో తన సొంత బిడ్డను నరబలి ఇచ్చిన బి. భారతి అనే మహిళకు మరణ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. భారతి తనకున్న 'సర్ప దోషం' తొలగిపోవాలనే దురుద్దేశంతో ఈ దారుణానికి ఒడిగట్టింది. భర్తపై తూకం రాయితో దాడి చేసిన కేసులో ఆమె గతంలోనే జైలు శిక్ష అనుభవించింది. ఈ నేరం కూడా ఆమెకు మరణ శిక్ష పడటానికి ఒక కారణంగా మారింది.మోతే మండలం మేకలపాటి తండాలో 2021 ఏప్రిల్ 15న ఈ దారుణం జరిగింది. భారతి ఇంట్లో ప్రత్యేక పూజలు చేస్తూ, ఏడు నెలల పసికందు గొంతు కోసి, నాలుకను కూడా కోసింది. ఆ సమయంలో ఆమె భర్త కృష్ణ, అనారోగ్యంతో మంచానపడిన మామ మాత్రమే ఇంట్లో ఉన్నారు. బిడ్డ ఏడుపు విని మామ లేచి చూడగా, రక్తపు మరకలతో భారతి బయటకు వస్తూ కనిపించింది. దేవుళ్ళకు బలి ఇచ్చి సర్పదోషం పోగొట్టుకున్నానని భారతి చెప్పింది. వెంటనే ఈ విషయాన్ని ఆయన తన కుమారుడు కృష్ణకు చెప్పారు. దాంతో కృష్ణ బంధువులకు, ఇరుగుపొరుగు వారికి విషయం చెప్పడంతో వారు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే పాప మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోతే పోలీసులు భారతిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పోలీసులు 10 మంది సాక్షులను విచారించారు. భారతికి సర్పదోషం ఉందని, దాని నివారణ కోసమే ఈ దారుణానికి ఒడిగట్టిందని కృష్ణ తెలిపాడు. అంతేకాకుండా, 2023లో కృష్ణ నిద్రిస్తుండగా భారతి తూకం రాయితో తలపై దాడి చేసింది. ఈ దాడిలో కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసులో భారతికి ఏడాది జైలు శిక్ష పడింది. పాఠశాలలో భారతి, కృష్ణ క్లాస్‌మేట్స్. ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మొదట ఆమెకు వేరే వ్యక్తితో వివాహం జరిగింది. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకున్నారు. 2019లో కృష్ణ, భారతి వివాహం చేసుకున్నారు. పెళ్లికి ముందు భారతి మానసిక సమస్యలతో బాధపడేదని, ఖమ్మంలో మానసిక వైద్యులను కూడా సంప్రదించామని కృష్ణ తెలిపాడు. ప్రస్తుతం భారతి చంచల్‌గూడ మహిళా జైలులో ఉంది. అన్ని సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసును 'అరుదైన కేసు'గా పరిగణించి భారతికి మరణ శిక్ష విధించింది.

## చేతికొచ్చినపంటనేలపాలు కావడంతో కుదేలైన మామిడి రైతులు







**కోరుకొండ ఏప్రిల్ 13** :"ూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలంలోశనివారం సాయంత్రంఆకస్మికంగా వీచినటువంటి వర్షంతో కూడినఈదురు గాలులకు కోరుకొండ మండలం, రాజానగరం మండలం గాదరాడ, నరసాపురం, సీతారాంపురం,పలు గ్రామాలలో వందలాది ఎకరాల్లో, మామిడి, జీడి మామిడి సపోటా పలు ఫలసాయం అందించే తోటలకు కాసిన మామిడి సపోటా కాయల నేలరాలి, చెట్లు విరిగిపోయి, రైతులకు తీరని నష్టంవాటిల్లింది. కొద్ది రోజుల్లో చేతికొచ్చిన పంట నేలపాలైన దృశ్యం చూసి, రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పెట్టిన పెట్టుబడులుఇంతకాలం చేసిన కాయాకష్టానికితగిన ప్రతిఫలం వచ్చే సమయంలో ప్రకృతి మాపై కన్నెర్ర చేసి మమ్మల్ని అప్పుల ఊబిలోకి దించిందని, రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.చేసిన అప్పులు పెట్టిన పెట్టుబడులు చేతికి రాక, రైతులం దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, రైతే దేశానికి వెన్నుముక అంటూ సమావేశాల్లో చెబుతున్న మాటను నిజం చేసే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు నేలపాయలైన తమపంటలను, ధ్వంసమైన చెట్లను, పరిశీలించి, సంబంధిత అధికారులతో అంచనా వేయించి తమకు నష్టపరిహారం అందించే దిశగా న్యాయం జరిగేలా, సహాయసహకారాలుఅందించాలని రైతులు కోరుతున్నారు.

## భూమన..నోటి దురద తగ్గించుకో లేకుంటే తాటతీస్తా

-మొదటి పేజి తరువాయి



**రామచంద్రపురం, ఏప్రిల్ 13** తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పటికైనా నోటి దురుసుతనం తగ్గించుకోవాలని.. లేకుంటే తాట తీస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా హెచ్చరించారు. తిరుమల దేవస్థానం మాజీ చైర్మన్ భూమన చౌకబారు రాజకీయాలు చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలి అంటూ మంత్రి సుభాష్ హెచ్చరించారు. సహజంగా మరణించిన గోవుల మృతి పై చిల్లర రాజకీయాలు చేసి తితిదే పవిత్రతను అపహాస్యం చేయొద్దని హెచ్చరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. తితిదే చైర్మన్ గా నువ్వు చేసిన అక్రమాలు, భక్తులకు, ప్రజలకు తెలుసని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే తగిన వైద్యం చేయాల్సి వస్తుంది అని అన్నారు. భూమన చైర్మన్ గా పని చేసిన కాలంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, శ్రీవారి డాలర్ల మాయం, కరోనా సమయంలో శ్రీవారి లడ్డూలు దారి మళ్లించడం, కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదం పవిత్రత మంట కలిపావ్ అంటూ దుయ్యబట్టారు. నీ పనికిమాలిన రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుంటున్నావ్.. వీటన్నిటికీ సమాధానం చెప్పే రోజు వస్తుంది సిద్ధంగా ఉండు అంటూ హెచ్చరించారు. కుట్రపూరితంగా వ్యవహరిస్తూ తితిదే పై విష ప్రచారం చేస్తున్నావ్ ఇదంతా వెనుక ఉండి ఎవరు చేయిస్తున్నారో ప్రజలకు తెలుసు అన్నారు. రాజకీయ లబ్ది పొందేందుకు కుళ్ళి రాజకీయాలు చేయొద్దని, శ్రీవారు చూస్తూ ఊరుకోరని, గుర్తుపెట్టుకో కాలం ప్రతి ఒక్కరికి తగని గుణపాఠం చెబుతుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో ఏడుకొండలు కాదు, ఐదు కొండలు అంటూ తప్పుడు ప్రచారం చేశావ్.. ఎక్కడో చనిపోయిన గోవులను తిరుమల గోవులుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.. ఇది సరికాదు అని మంత్రి సుభాష్ మండిపడ్డారు. తిరుమల గోశాలలో ఉన్న గోవులను 266 మంది సిబ్బంది జియో టాకింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ సంఘక్షిస్తున్నారన్నారు. హిందూ ధర్మంను పరిరక్షించాల్సిన చోట చౌకబారు రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సమైక్యత, సమానత్వం, అన్ని వర్గాలు, ప్రాంతాల కోసం పనిచేసే కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. భక్తులు ఈ వదంతులు నమ్మొద్దని మంత్రి సుభాష్ కోరారు.

## ధర్మవరం పట్టణ&రూరల్ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం



**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా ) ఏప్రిల్13:** రాష్ట్ర పార్టీ ఆదేశాలననుసరించి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు రేపటి దినం అనగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించు కార్యక్రమం జరుగును. అందులో భాగంగా రేపు ఉదయం 9 గంటలకు ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్ లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి కళా జ్యోతి సర్కిల్లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించడం జరుగును. కావున ఈ కార్యక్రమమునకు రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, నియోజకవర్గ పార్టీ కమిటీ నాయకులు, నియోజకవర్గ అనుబంధ సంఘాలపార్టీ నాయకులు,రూరల్ కన్వీనర్లు,పట్టణ అధ్యక్షులు, పట్టణ రూరల్ పార్టీ కమిటీ నాయకులు నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ కోఆర్డినేటర్లు వార్డ్ అధ్యక్షులు వార్డు మరియు గ్రామ కమిటీ నాయకులు తెలుగు యువత,తెలుగు మహిళ, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ఓసి నాయకులు, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి నాయకులు నంబక్, ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకులు ధర్మవరం పట్టణ%రూరల్ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము

ముఖ్య గమనిక రేపు ఉదయం 9 గంటలకు ఖచ్చితంగా ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్ లోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు ప్రతి ఒక్కరు చేరుకోవాల్సిందిగా కోరుచున్నాము

## నాకు మంత్రి పదవి పక్కా... కానీ కొందరు...!: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

-మొదటి పేజి తరువాయి

జానారెడ్డి వంటి సీనియర్లు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి విమర్శలు తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి దక్కడం పక్కా అని, ఆ మేరకు పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, కొందరు కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి జానారెడ్డి పేరును ప్రస్తావించారు. ధర్మరాజులా వ్యవహరించాల్సిన జానారెడ్డి వంటి సీనియర్ నేతలు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. జానారెడ్డి 30 ఏళ్లు మంత్రిగా పనిచేశారని... కానీ రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు పదవులు ఇవ్వాలని ఆయనకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నకు మంత్రి పదవి ఉందని, తమ్ముడికి మంత్రి పదవి ఇవ్వకూడదా? అని ప్రశ్నించారు. తాను పదవుల కోసం ఎవరి వద్ద యాచించనని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఒకసారి మోసపోతే మోసగాడి తప్పు... పదే పదే మోసపోతే... అది మన తప్పే: కేటీఆర్

-మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి వంటి మోసపూరిత వ్యక్తిని నమ్మడం వల్ల ప్రజలు నిరాశకు గురయ్యారని, రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. మల్కాజ్‌గిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అవాస్తవమని, దీని ఫలితంగా ప్రజల జీవితాలు సంక్షోభంలో పడ్డాయని విమర్శించారు. ఒకసారి మోసపోతే మోసగాడి తప్పే అవుతుంది, కానీ పదే పదే మోసపోతే మనదే తప్పని ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ అన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, అలాగే అన్ని ఎన్నికల్లోనూ వారిని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అధోగతి పాలవుతున్నా రేవంత్ రెడ్డి మాత్రం సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు కూడా రేవంత్ రెడ్డి పాలనతో విసిగిపోయారని, ఇక ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కేటీఆర్ కొనియాడారు. డంపింగ్ యార్డ్ వంటి సమస్యలపై ఆయన పోరాడుతున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారని తెలిపారు. మంచి నాయకుడిని ఎన్నుకుంటే మార్పు సాధ్యమని రాజశేఖర్ రెడ్డి నిరూపించారని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ఆత్మ, తెలంగాణ ఆత్మాభిమానం కాపాడాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ నెల 27న జరగబోయే పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 25 సంవత్సరాల పార్టీ ప్రయాణం ఒక మైలురాయి అని, తెలుగు రాష్ట్రాల్లో ఇంతటి ఘనత సాధించిన రెండో పార్టీ మనదే అని అన్నారు.

## ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ ప్రకటన

-మొదటి పేజి తరువాయి

తెలిపారు. గతంలో 244 పౌన్లుగా ఉన్న ఆయన బరువు ప్రస్తుతం 224 పౌన్లకు తగ్గిందని నివేదికలో వెల్లడించారు. డొనాల్డ్ ట్రంప్ తరచూ సమావేశాలు, బహిరంగ ప్రదర్శనలు, గోల్ఫ్ ఈవెంట్‌లలో పాల్గొంటారని ఆయన వైద్యుడు తెలిపారు. జూన్ 14న ట్రంప్ 79వ పుట్టినరోజు జరుపుకోనున్నారు.

## అనకాపల్లి బాణసంచా ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

-మొదటి పేజి తరువాయి

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తి అండ ఉంటుందని భరోసా ఇచ్చారు.మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు మోదీ ప్రకటించారు. అదేవిధంగా, గాయపడిన వారికి రూ. 50 వేల రూపాయల పరిహారం అందజేస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు."ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం చాలా బాధాకరం. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు అన్ని విధాలా సహాయం చేయడానికి స్థానిక యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో 8 మంది మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల్లో ఎక్కువ మంది తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందిన వారుగా గుర్తించారు.

## 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అంకితం చేస్తా: మంత్రి నారా లోకేశ్

-మొదటి పేజి తరువాయి

సహకారంతో ఎప్పుడూ లేని విధంగా 90 రోజుల్లోనే ఫైలును కేబినెట్ ముందుకు తీసుకువచ్చామని తెలిపారు.

భూగర్భ డ్రైనేజీ, నీరు, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టులను జూన్ నెల నుండి ప్రారంభిస్తామని లోకేశ్ వెల్లడించారు. పార్కులు, చెరువులను అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి పార్కును ప్రారంభించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో 31 కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చానని, అందులో 17 భవనాలకు స్థలాలు గుర్తించామని, రెండింటి నిర్మాణాలు ప్రారంభించామని తెలిపారు. రానున్న 18 నెలల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో రోడ్ల దుస్థితిని గుర్తు చేస్తూ, ప్రస్తుతం గుంతలు పూడ్చి రోడ్లను బాగు చేస్తున్నామని చెప్పారు. పీపీపీ విధానంలో మంగళగిరి - తెనాలి ఫోర్ లైన్ రోడ్డును చేపట్టామని తెలిపారు. వరదల సమయంలో మహానాడు కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరకుండా రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.2019 ఎన్నికల్లో ఓటమి తనలో కసిని పెంచిందని, ఐదేళ్లు కష్టపడి ప్రజల మనసు గెలుచుకుని భారీ మెజారిటీతో విజయం సాధించానని లోకేశ్ అన్నారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు అందజేశామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, పట్టుదల, నిబద్ధతతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మంగళగిరి అభివృద్ధికి సంబంధించిన ప్రతి విషయంలోనూ ఎమ్మెల్యేగా తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. స్వచ్ఛ మంగళగిరి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల సహకారంతో మంగళగిరిని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వివేకానంద స్వామి విగ్రహానికి విరాళం అందజేత

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోనీ సంగాయపల్లి గ్రామంలో గ్రామ యువజన సంఘం సభ్యుల మేరకు స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి 30 వేల రూపాయలు విరాళం అందజేశారు. అలాగే గ్రామ పెద్దలు తిరుపతిరెడ్డి, జనార్దన్ రెడ్డి, చుక్కారెడ్డి , రవీందర్ రెడ్డి, మరియు ప్రజలు యువకుల సహకారంతో గ్రామం నడిబొడ్డున స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు పెద్దలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి, యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతీకగా వివేకానంద స్వామి విగ్రహాన్ని సంగాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ పెద్దలు ప్రకటించారు.


వివేకానంద స్వామి యొక్క జీవితం, సిద్ధాంతాలు యువతకు మార్గదర్శిగా ఉంటాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. విగ్రహ నిర్మాణానికి కావాల్సిన స్థలం కేటాయించడమేకాక, అవసరమైన విరాళాల సేకరణ,నిర్మాణ పనులకు సహకారం అందజేయడానికి గ్రామస్తులు ముందుకు వచ్చినట్లు గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో సాంస్కృతిక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే మార్గం సిద్ధమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తూ వివేకానంద స్వామి విగ్రహానికి విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో, వివేకానంద స్వామి యువజన కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి,శివప్రసాద్,జిల్లెల్ల శ్రీనివాసరెడ్డి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి,కేశవులు గౌడ్,నరేష్ గౌడ్, కొండల్ గౌడ్,దిలీప్ కుమార్ ,నాగరాజు గౌడ్,సతీష్ కుమార్,సురేష్ గౌడ్,పాల్గొన్నారు.

# బీజేపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాం వరకు భారీ ర్యాలీ



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులు అర్పించడమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మ గార్లను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, కో ఆప్షన్ నెంబర్ మేడిశెట్టి శ్రీధర్, కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ గిరిజన గిరిజన మోర్చా నాయకుడు నరేందర్ రాథోడ్, నాగర్ కర్నూలు జిల్లా పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, రేవల్లి రాజు,శ్రీను యాదవ్, రామస్వామి, గోరటి భరత్, రమేష్ గౌడ్,గోజే ఆనంద్, బుచ్చయ్య,కృగోరటి గిరి, కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన సలేశ్వరం లింగమయ్య జాతర



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ అమర్ నాథ్ గా పేరుగాంచిన సలేశ్వరం యాత్ర భక్త జనసంద్రంతో పోటెత్తింది. నల్లమల అడవుల్లో ఎత్తైన కొండలు లోయలను దాటుకుంటూ, సహజసిద్ధమైన జలపాతాలను దాటుకుంటూ, నాలుగు కిలోమీటర్ల మేర నడకమార్గాన వెళ్లి మూడు రోజులపాటు జరిగే జాతరలో లింగమయ్యను దర్శించుకున్నారు భక్తులు. నేటితో సలేశ్వరం యాత్ర ముగిసింది. దక్షిణాది అమర్ నాథ్ గా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య దర్శనానికి ఈ సంవత్సరం కూడా భక్తులు పోటెత్తారు. కొండ కోనల్లో కొలువైన ఆ పరమశివుని కృప కోసం, అతి కష్టమైన మార్గంలో ప్రయాణం చేస్తూ సలేశ్వరం చేరుకుంటారు భక్తులు. చెంచులే పూజారులుగా అటవీ ప్రాంతంలో ప్రకృతి రమణీయత మధ్య కొలువైన సలేశ్వరం లింగమయ్య దర్శనానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. కొండలు, లోయలు ఎక్కి దిగుతూ ఇరుకుదారుల్లో, సహజ సిద్ధంగా ఏర్పడిన జలపాతం పక్కనుండి అతి జాగ్రత్తగా నడుస్తూ స్వామి వద్దకు చేరుకోవాలి. హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలోని పరహాపూర్ నుంచి రాంపూర్ చెంచు పెంట వరకు ఇసుకేస్తే రాలనంత జనం లింగమయ్య దర్శనానికి పయనం కావడంతో హాజీపూర్ గ్రేట్ నుండి మన్ననూరు చెక్ పోస్ట్ వరకు వాహనాల కు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. సలేశ్వరం లోయలోకి వెళ్లేందుకు మరో మార్గమైన లింగాల మండలం అప్పాయి పల్లి గిరిజన గుండాల దారి సైతం భక్తజనంతో కిక్కిరిసిపోయింది. ఈసారి విపరీతంగా సలేశ్వరానికి భక్తజనం పోటెత్తడంతో సగం మంది స్వామిని దర్శించుకోకుండానే వెనుతిరిగి వెళ్ళి పోయారు. శుక్రవారం నుండి నేటి వరకు ప్రతిరోజు రెండు లక్షల వరకు భక్తజనం లింగమయ్యను దర్శించుకున్నారు. అత్యంత ప్రమాదకరమైన మార్గంలో, సహజ జలపాతం పక్కన ఉన్న బెత్తెడు బాటలో నడుస్తూ లింగమయ్యను దర్శించుకున్న భక్తులు ఈరోజు సాయంత్రంతో జాతర ముగియడంతో తిరుగు ప్రయాణమయ్యారు. కనీసం పది రోజులు పాటు నిర్వహించాల్సిన జాతరను కేవలం మూడు రోజుల పాటే నిర్వహిస్తామని అధికారులు ప్రకటించడంతో ఒకేసారి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు

# శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా అన్నదానం

## పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు



**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివారహస్వామి ఆలయంలో ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ తనయుడు, యువ కాంగ్రెస్ నేత ఇనగంటి రామారావు ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాదరావు తనయుడు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని భక్తులకు స్వయంగా తన చేతుల మీదుగా అన్నం వడ్డించారు. అంతకన్నా ముందు శ్రీను బాబు ఆదివరాహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ



**కమాన్ పూర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆదివారం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు కల్వకుర్తి నియోజకవర్గం లోనీ ఆమనగల్ మండలం చెన్నంపల్లి (మాలేపల్లి) గ్రామంలో మధ్యాహ్నం 1:00 గంటలకుశ్రీ లక్ష్మీచెన్న కేశవస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరు కానున్నారు. అనంతరం కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో మధ్యాహ్నం 2:30 గంటలకు డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం తో పాటు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని కమ్యూనిటీ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించనున్నారు కావున ప్రింట్ %ౘ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరు.

# నేడు అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో రేపు ఉదయం 9:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున మండలంలోని సింగల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.

# కలకాలం కలిసి ఉండేది స్నేహితులే



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలంలోని నరసయ్యపల్లి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున 1980-81 ఎస్ ఎస్ సి బ్యాచ్ సుల్తానాబాద్ జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎలాంటి కల్మషం లేనిది బాల్య స్నేహితులదేనిని అన్నారు. దైనందిన జీవితంలో స్నేహితులు కలుస్తుంటారు. వెళుతుంటారు, కానీ కలకాలం నిలిచేది బాల్య స్నేహమేనని అన్నారు. బాల్య మిత్రుల మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెస్తూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ముదావాహమని కొనియాడారు. గురువులను సన్మానించడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సత్కరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వాహకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కొల్లూరి అశోక్, నగునూరి అశోక్, రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వృద్ధురాలు మృతి



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 13:** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలోని, జిఎం కార్యాలయ సమీప జాతీయ రోడ్డు వద్ద,ఉదయం 9 గంటలకు మహంకాళి భూదేవి జి.ఎం కార్యాలయం వైపు కిరాణా దుకాణానికి వెళ్లి ఇల్లందు క్లబ్ వైపు తిరిగి వస్తుండగా.. కారు అతివేగంగా బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు వైపుకు వెళుతున్న కారు నెంబర్ టీఎస్19 టి 5562 ని దాని యొక్క డ్రైవర్ అతివేగంగా, ఆ జాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడం వలన,రోడ్డు దాటుతున్న భూదేవినీ ఢీకొట్టడంతో..ఆమె అక్కడికక్కడే మరణించినది. ఈ సంఘటనపై మృతురాలి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ప్రజలకు పోలీస్ సూచనలు ఇస్తూ ప్రజలు రహదారిని నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే దాటవలనని,ఒకవేళ కొన్ని సందర్భంలో రహదారిని దాటవలసి వచ్చిన జాగ్రత్తగా చూసుకొని దాటాలని తద్వారా,రోడ్డు ప్రమాదాలను నివారించుటకు ఆస్కారం ఉంటుందని , అదేవిధంగా జన సమూహ ప్రాంతాలలో వాహనదారులు నెమ్మదిగా,జాగ్రత్తగా వెళ్లాలని ఈ సందర్భంగా మందమర్రి ప్రజలకు ఎస్ఐ రాజశేఖర్ సూచించారు.

# 30 వసంతాల నంది మేడారం ఎస్ ఎస్ సి" పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అగ్ని ధారన్యూస్ ధర్మారం/**పెద్దపల్లి జిల్లా ధర్మారంమండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులు 1994-1995 సంవత్సరం పదవ తరగతి పూర్తయిన 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని యోగక్షేమాలుతెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భాగోద్వేగానికి గురయ్యారు నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదవు తో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారుఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపి రెడ్డి, నర్సింగం పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆవుల రాజేష్, ఆకారి రాజేశం, బోయిని తిరుపతి,దుంపటిశ్రీనివాస్,బందెల వంశీధర్, పొన్నవేని కొమరయ్య, ఏంపల్లి శ్రీప్రవీణ్, బద్దం తిరుమలరెడ్డి,యతీశ్వర్ రెడ్డి,లింగమూర్తి,తోకలవంశినర్సయ్య ,సుదర్శన్ నూనె రవి,గోపికిషన్,సత్యనారాయణ,శేఖర్,వంశీప్రియ,సుజాత,పద్మజ,మంజుల, ప్రసన్న కుమారి,విజయ,మంగ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే అవసరం



### ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.

### ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్,**ఏప్రిల్ ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్,బ్లాక్ బెల్ట్ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే,మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల,మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని,ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని,రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం,ఇక్బాల్,సతీష్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందుండాలి





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొంకటి వినీత్ కుమార్, రామగిరి విజయ్ గోదావరిఖనిలో వి ఆన్లైన్ సర్వీస్ స్థాపించారు. వారికి వచ్చిన ఆదాయంలో కొంత సమాజ సేవకు ఉపయోగించాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రం లో నివసిస్తున్న మానసిక వికలాంగులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆదివారం రెండు సీలింగ్ ఫ్యాన్ లను నిర్వాహములకు అందజేశారు. అనంతరం అరటి పండ్లు బిస్కెట్స్ చల్లటి పానీయాలు అందించారు. మానసిక వికలాంగుల పిల్లలతో రోజంతా గడిపారు. ఈ సందర్భంగా యువకులను నిర్వాహకులు ప్రశంసించారు.కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య మాట్లాడుతూ.. నేటి యువత విలాసాలకు అలవాటు పడుతూ తప్పుడు మార్గాలు ఎంచుకుంటూ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా యువకులకు ఇరువురు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇద్దరికీ శాలువా తో సన్మానించారు. మునుముందు ఇంకా మంచి కార్యక్రమాలు చూసించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మెంటరింగ్ మాజీ జిల్లా కమిటీ సభ్యులు కొంకటి లింగమూర్తి కొంకటి, వంశీ, అమర జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పాఠ్యంశాల్లో చేర్పించాలి..!

### - అంబేద్కర్ అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత

### - కమాన్ పూర్ లో అంబేద్కర్ దీక్ష - దివాస్ కార్యక్రమం

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్:** భారత రాజ్యాంగాన్ని విద్యార్థి దశలోనే అవగాహనా కల్పించేలా పాఠ్యంశాల్లో రాజ్యాంగాన్ని పొందుపర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ దీక్షా - దివాస్ కార్యక్రమంలో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని రెండు సార్లు ఓటమి చేసేందుకు ప్రయత్నించిన ఓ పార్టీ మళ్ళీ అంబేద్కర్ వాదాన్ని ఎట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంబేద్కర్ కు క్షమాపణ చెప్పి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. రాజకీయ స్వార్థం కోసం పగటి వేషాలు వేసిన బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారాన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన వాడని.. కొందరు కొందరి వాడిగా ప్రచారం చేయడం సరైంది కదాన్నారు. మంథని నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా వారి చరిత్రను ఆయా వర్గాలకు తెలియజేసే విధంగా కృషి చేయడమే కాకుండా.. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హక్కులు, అభివృద్ధి, అభ్యున్నతి కోసం పాటు పడుతున్న మంథని ఎమ్మెల్యే పుట్ట మధు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..!

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా.. రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆదర్శనగర్ లో ఆదివారం పీ.ఏ. సీ. ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ? 40 వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. వరి దాన్యం విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంకమం, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రణాళికతో ముందుకు సాగుతుందన్నారు.అంతకు ముందు కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వర్గీయ మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు తన తనయుడితో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులకు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు శ్రీపాదరావు వర్ధంతిని పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షీల్డ్ ల బహుకరణ కార్యక్రమంలో పాల్గొని పలువురికి షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కొక్కంటి క్రాస్ లో జరిగిన వివాహానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్





**తనకల్లు ఏప్రిల్ 13: :** ఓడి చెరువు మండలం బలిజపల్లికి చెందిన పెళ్లి కుమారుడు గజేంద్ర పెళ్లి కుమార్తె కవిత వివాహం తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లో జరిగిన వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వధూవరులను ఆశీర్వదించారు. నియోజవర్గం నుంచి తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈకార్యక్రమంలో ఓడి చెరువు మండలం టీడీపీ కన్వీనర్ జయచంద్ర తోపాటు స్థానిక కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కమ్మవారిపల్లిలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త చంద్ర కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శఓడి చెరువు మండలం కమ్మవారి పల్లికి చెందిన చంద్రశేఖర్ నాయుడు ద్విచక్ర వాహనం లో పడి మృతి చెందారు మీ సమాచారాన్ని తెలుసుకున్న మాజీమంత్రి హుటావుటిన ఆ గ్రామానికి వెళ్లి చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రశేఖర్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. అన్ని విధాలుగా మా కుటుంబానికి అండగా ఉం టామని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ మృతి నా కు టుంబానికి తీరనిలోటు అని కొనియాడారు. ఈ కార్యక్ర ్మంలో టిడిపి నాయకులు

# దేవుడితో కూడా మీ రాజకీయాలు చేస్తారా

### గోవుల మృతిపై కరుణాకర్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

### వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సునీత

### 12మంది లబ్ధిదారులకు 4లక్షల 63వేల సాయం

**రాప్తాడు ఏప్రిల్ 13: :** వైసీపీ నాయకులు కుల, మత, శవ రాజకీయాలే కాకుండా దేవుడితో కూడా రాజకీయాలు చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు 4లక్షల 63 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత



మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తుంటే.. వైసీపీ నాయకులు తమ స్వార్థం కోసం అన్నింటా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీటీడీ ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు మృతి చెందాయని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చెప్పేవన్నీ పచ్చి అబద్దాలని.. అసలు ఆయనకు ఈసమాచారం ఎవరిచ్చారో చెప్పాలన్నారు. మొదటి నుంచి టీటీడీ విషయంలో వైసీపీ రాజకీయాలు చేయడం.. అక్కడ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరిస్తోందన్నారు. మొన్నటికి మొన్న లడ్డూ కల్తీ గురించి వైసీపీ నాయకులు ఆడిన డ్రామాలు అందరికీ తెలిశాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో సౌకర్యాలు, లడ్డూ, దర్శనాలు వంటి వాటిపై భక్తులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడ ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తుందోనన్న భయంతో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. మాలాంటి కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. గోశాలలో వంద ఆవులు చనిపోలేదని నిరూపించేందుకు అక్కడ టీటీడీ సిద్ధంగా ఉందని.. మరి కరుణాకర్ రెడ్డి దీనికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకుని.. ఆ వెంకటేశ్వరస్వామి శరణు కోరాలని.. లేకపోతే ఆ దేవుడే మీకు తగిన శిక్ష వేస్తాడని పరిటాల సునీత అన్నారు

## గ్రామ సభలో పాల్గొనండి ప్రశ్నించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి - కె.అల్తాఫ్



అనంతపురము ఏప్రిల్ 13: ప్రజలలో అవగాహన కల్పించడం కోసం అనంతపురము మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఈనెల 14 నుండి జరుగు గ్రామ సభలలో పాల్గొనండి, సమస్యలపై ప్రశ్నిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడండి అంటూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి కె.అల్తాఫ్ , ఎం. సాంబశివుడు పిలుపునిచ్చారు. అనంతపురము మండల పంచాయతీ పరిధిలో ఉన్న కక్కలపల్లి పంచాయతీ పరిధిలోనీ పురవీధుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మైక్ ద్వారా నినాదాలు చేస్తూ, గ్రామసభలపై అవగాహన కల్పిస్తూ ,ఓటర్లు అందరూ పాల్గొనాలని ప్రచార కార్యక్రమం చేపట్టారు.ప్రజాస్వామ్యానికి గ్రామాలు పట్టుకొమ్మలు అటువంటి గ్రామాలలో యువతకు హక్కులపై ,చట్టాలపై అవగాహన లేకపోవడం చేత ప్రశ్నించాల్సిన గొంతులు మూతపడి చేతులు కట్టుకొని అధికారుల చుట్టూ తిరుగుతూ లంచాలు ఇచ్చి మరింత అవినీతిపరులుగా మార్చుతున్నారు. ఇటువంటి తరుణంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేసి సుపరిపాలన కోసం ప్రజలే ఎవరి సమస్యలు వారే పరిష్కరించుకోవడానికి వీలుగా గ్రామసభల ద్వారా అవకాశం కల్పించారు. కావున ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు గ్రామసభలలో పాల్గొని తమ పంచాయతీ పరిధిలోని గ్రామములో నీరు, మరుగుదొడ్లు ,రోడ్లు ,కరెంటు, పన్నులు, ఆస్తి రికార్డులు వంటి సమస్యలు,మరియు పంచాయితీ ఆదాయ ,ఖర్చులు వివరాలు అడిగి తెలుసుకోవాలని, అపరిష్కృత సమస్యలు పరిష్కరించుకోవాలని, గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.సుబ్బరాయుడు సదాశివ ,తిరుపాలు ,రూరల్ అధ్యక్షులు సంగా.ఫణిభూషణ్ , బాబా ఫక్రుద్దీన్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో ...రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా పోలీసుల వాహనాల తనిఖీలు

అనంతపురము ఏప్రిల్ 13: : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు





పోలీసులు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనాలు తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన చేశారు. ముఖ్యంగా... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని... ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని... తదితర రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు

## వంగరలో ఈస్టర్ డే...

వంగర ఏప్రిల్ 13: : వంగర మండల కేంద్రంలో స్థానిక ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్





సుధాకర్ ఆధ్వర్యంలో క్రైస్తవులు మ్రాని కొమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. దావీదు తనయ హొసన్న, యూదుల రాజుకు జేజేలు, అంటూ కేకలు వేస్తూ , పాటలు పాడుతూ ఏసుప్రభును కీర్తించి పురవీధులలో తిరిగారు. అనంతరం ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక దివ్య పూజ బలి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వారం ఎంతో పవిత్రమని, ఏసుక్రీస్తును శ్రమలను స్మరించుకోవాలని ఫాదర్ సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపదేశులు, సిస్టర్స్, పలు గ్రామాల క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దివ్యాంగులకు కూరగాయలు పంపిణీ,











గూడూరు, ఏప్రెల్ 13, కృపసేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు అత్తిమంజరి గోపాల్,మల్లీశ్వరి దంపతుల కుమారుడు రామ శివకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని దివ్యాంగులకు కూరగాయలు పంపిణీ.తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని మాయాబజార్ లో ఉన్న సిపిఎం ఆఫీస్ నందు ఆదివారం కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు అత్తిమంజరి గోపాల్,మల్లీశ్వరి దంపతుల కుమారుడు రామ శివకృష్ణ పుట్టినరోజు వేడుకలను దివ్యాంగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రామ శివకృష్ణ కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు అనంతరం నిరుపేదలైన 20 మంది దివ్యాంగులకు అత్తిమంజరి గోపాల్,మల్లీశ్వరి దంపతుల కుమారుడు రామ శివకృష్ణ వారి చేతులు మిందగా కూరగాయలు పంపిణీ చేశారు.అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ-రామ శివకృష్ణ జన్మదిన వేడుకలు ఇక్కడ అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అలాగే దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా వారు తమ జీవనం సాఫీగా కొనసాగించేందుకు సహాయం లభిస్తుంది అని అన్నారు..రామ శివకృష్ణ మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు వేడుకలను పెద్దవాళ్ల సమక్షంలో చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు అదేవిధంగా మీ యొక్క ఆశీర్వాదం నాకు ఎప్పుడూ ఉండాలని అలాగే కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయని నిజమైన పేదవారిని గుర్తించి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే అత్తిమంజరి గోపాల్ మాట్లాడుతూ మా కుమారుడు రామ శివకృష్ణ పుట్టినరోజు కార్యక్రమం పేదవారి సమక్షంలో నిర్వహించడానికి ముఖ్య కారణం మా కుమారుడే వాడి సూచన మేరకే ఈ కార్యక్రమం నిర్వహించామని ఇంత చిన్న వయసులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని మంచి ఉద్దేశం నా కుమారుడుకు ఉన్నందుకు మేము గర్విస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,అత్తిమంజరి గోపాల్,మల్లేశ్వరి, రామ శివకృష్ణ, పర్వతాల రమేష్, పెయ్యల రమణయ్య, చవల సురేంద్రబాబు,బండి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం





- అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవచ్చు.
- ధాన్యం కొనుగోలుపై వదంతులను నమ్మవద్దు
- జిల్లాలో ఇప్పటికే రూ. 18.81 కోట్ల విలువైన 9,223 మెట్రిక్ టన్నుల కొనుగోలు
- 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమవుతోంది
- జిల్లాలో ఎక్కడా గోనె సంచుల కొరత లేదు
- నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను బ్లాక్ లిస్టులో పెడతాం.
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**నున్న, ఏప్రిల్ 13,** : రబీ (2024-25) సీజన్‌కు సంబంధించి ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని.. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నదాతలకు భరోసా కల్పించారు. డా. జి.లక్ష్మీశ ఆదివారం విజయవాడ రూరల్ నున్న సమీపంలోని పోలవరం కెనాల్ బండ్ ప్రాంతాన్ని సందర్శించారు. రైతుల ధాన్యం రాశులు, బస్తాలను పరిశీలించి పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల సమక్షంలో ధాన్యం తేమ శాతం పరిశీలనతో పాటు ధాన్యాన్ని లారీలకు ఎక్కించి, మిల్లులకు తరలించే ప్రక్రియను పరిశీలించారు. 45 లారీలకు ఇండెంట్ పెట్టడం జరిగిందని.. అదనంగా లారీలను ఏర్పాటుచేసి సోమవారం సాయంత్రంలోగా మొత్తం ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేయాలని అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. పౌరసరఫరాలు, రెవెన్యూ, వ్యవసాయ తదితర సమన్వయ శాఖల అధికారులతో అప్పటికప్పుడే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారు. రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు అమ్ముకోవచ్చని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వదంతులను నమ్మవద్దన్నారు. బుడమేరు వరదల కారణంగా ఖరీఫ్ పంటకు ఇబ్బంది ఎదురైనా ఇప్పుడు రబీలో మాత్రం చాలా మంచి దిగుబడులు వచ్చాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని.. ఆ ఆనందానికి తగిన ప్రతిఫలం సత్వరం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,66,470 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా.. ఇప్పటివరకు 38,667 మెట్రిక్ టన్నుల ధాన్యం కోతలు జరిగాయని, వాటిని ఎండబెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పౌర సరఫరాల శాఖ ద్వారా 601 మంది రైతుల నుంచి రూ. 18.81 కోట్ల విలువైన 9,223 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమవుతోందని, దీంతో రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందిలేకుండా 4,20,000 గోనె సంచులను సిద్ధంగా ఉంచడం జరిగిందని, 143 వాహనాలు, 1,070 మంది హమాలీలు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటున 900-1,100 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరుగుతోందని, జిల్లావ్యాప్తంగా 107 రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ద్వారా ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు ఉన్నాయని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే ఉపయోగించడానికి వీలుగా టార్పాలిన్లను కూడా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ట్యాగ్ చేసిన 17 మిల్లులకు తహశీల్దార్లను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. లోడింగ్ కు అన్లోడింగ్ కు మధ్య సమయం ఎట్టి పరిస్థితుల్లోనూ 10 గంటలకు మించకుండా ఆదేశాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. మద్దతు ధరలో ఇష్టం వచ్చినట్లు కోత పెట్టి నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే అలాంటి మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

అందుబాటులో జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్:

రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఎలాంటి సహాయం కావాలన్నా, ఎలాంటి ఇబ్బంది ఉన్నా సత్వరం తెలియజేసి సమస్యను పరిష్కరించుకునేందుకు వీలుగా జిల్లాస్థాయిలో 77020 03571 నంబరుతో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఏమైనా సందేహాలున్నా నివృత్తి చేసుకునేందుకు నేరుగా ఈ కంట్రోల్ రూమ్ నంబరుకు కాల్ చేసి సహాయం పొందొచ్చని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

%ఎఱ% అంటే చాలు చకచకా ధాన్యం కొనుగోలు:

అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులూ పడాల్సిన అవసరం లేదని.. 73373 59375 వాట్సాప్ నంబరుకు %ఎఱ% అని మెసేజ్ పెడితే చాలు చకచకా ధాన్యం కొనుగోలు చేసే సేవలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. ఏ కేంద్రంలో, ఏ రోజు, ఏ సమయంలో, ఏ రకం ధాన్యం అమ్మదలచుకున్నారో మెసేజ్ ఇస్తే స్లాట్ బుక్ అవుతుందని తెలిపారు. ఏఐ వాయిస్ ఓవర్‌తో రైతులకు దారిచూపుతూ వాట్సాప్‌లో తేలిగ్గా ధాన్యం కొనుగోలు షెడ్యూల్ చేసేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కలెక్టర్ వెంట పౌర సరఫరాల జెడ్ఎం జి.శిరీష, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ముత్యాల శ్రీనివాస్, వీఏఏ కె.మౌనిక తదితరులు ఉన్నారు.

# కులం పునాదులపై జాతిని నిర్మించలేమన్న అంబేద్కర్

### (ఏప్రిల్ 14 బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా

అంబేద్కర్ పుట్టిన గడ్డ ఒకనాటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన (ఇప్పటి మధ్యప్రదేశ్ రాష్ట్రం) మౌ పట్టణానికి ప్రధాని మోడీ వెళ్లారు. అంబేద్కర్ సమాధి వద్ద మోకరిల్లి 'ఓ అంబేద్కర్ దేవుడా మీరు లేకుంటే నేను దేశానికి ప్రధాని అయ్యేవాడిని కాదని' అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత భారత రాజ్యాంగాన్ని గుండెకు హత్తుకుని 'మేము రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేశాయి. కానీ మేమే అసలైన రాజ్యాంగ రక్షకులమని' సెలవిచ్చారు. రాజ్యాంగ రక్షకులు అయితే దాని మౌలిక లక్ష్యాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్య స్ఫూర్తి, సామాజిక న్యాయం వంటి వాటి మూలలను ఎందుకు దెబ్బతీస్తున్నారు? పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తన ఆరెస్సెస్ గొంతు ద్వారా అంబేద్కర్‌ను కించపరిచాడు. అంబేద్కర్ బతికున్నకాలంలో నేనుంటే ఆయన్ను తుపాకీతో కాల్చి చంపేవాడినని ఆరెస్సెస్ కార్యకర్త హమారా ప్రసాద్ అన్నారు. కర్నాటక మంత్రి అనంతరావు హెగ్డే మాకు 400సీట్లు ఇస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్నాడు. నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ రాజ్యాంగాన్ని మార్చే హక్కు మాకుంది. భాజపా మార్చేస్తాం. అందులో ఉన్న సెక్యులర్, సోషలిస్టు వంటి పదాలను తొలగిస్తాం' అన్నాడు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కాదు, ఆయనొక్కడే రాయలేదని పలుమార్లు అవమానిస్తూ ఆరెస్సెస్, బీజేపీ నేతలు మాట్లాడారు. ఈ వ్యాఖ్యలన్ని వాళ్లు వ్యక్తులుగా చేసినవి కావు వారి ఆరెస్సెస్-బీజేపీ మూల సిద్ధాంతం మనుస్మృతి గొంతు నుండి వచ్చినవే. 1925లో ఏర్పడిన ఆరెస్సెస్ అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల స్పష్టమైన వైఖరి కలిగి ఉన్నది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇది ఒక అతుకులబొంత లాంటిది. ఇది బ్రిటన్ అమెరికా ఇంగ్లాండ్ నుండి అరువు తెచ్చుకున్నది. వేల ఏండ్ల కిందటే మన హైందవ ధర్మము, దేశాన్ని నడిపించే చాతుర్వర్ణ మనుస్మృతి ధర్మమే మన ప్రాచీన భారత రాజ్యాంగం అని ప్రకటించింది. అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అమెరికా కొలంబియా విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం ఎదుట 300 అడుగుల స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెల కొల్పారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ 125వ జయంతిని అంతర్జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించింది. రష్యా అధ్యక్షులు పుతిన్ తన ఛాబర్ వెనక అంబేద్కర్ చిత్రపటం పెట్టుకున్నాడు. ప్రపంచమంతటా ఆయన ప్రతిష్ట పెరుగుతుంటే మన దేశంలో మాత్రం అంబేద్కర్ విగ్రహాలకు నిప్పుపెట్టే నీచత్వాలు, కాళ్లు చేతులు తీసేసే దుర్మార్గాల్ని పాలకులు పెంచి పోషిస్తున్నారు! అంబేద్కర్ మనదేశంలో అంటరాని కులంలో పుట్టడమే నేరమా? ఆయనకు దేశ పాలకులు ఇచ్చే గౌరవం ఇదేనా? ఈ సందర్భంగానైనా ఆలోచించాల్సిన అవసరం ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే రాజ్యాంగం రాశాడు, రిజర్వేషన్లు ఇచ్చాడు అనే పరిమిత అవగాహనతో మాత్రమే ఆయన్ను చూస్తు న్నారు. కానీ, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం, రాష్ట్రాలు- మైనార్టీలు, కులనిర్మూలన వంటి గ్రంథాలు అధ్యయనం చేస్తే భారత భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలు ఏమిటో అవగతమవుతుంది. ఓ వైపు సంఘ్ పరివార్ అంబేద్కర్‌ను అవమానిస్తుంటే ఆయన లక్ష్యాలను తుంగలో తొక్కుతుంటే, మరోవైపు అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామనే వాళ్లు అంతకన్నా ఎక్కువే ఉద్భవిస్తున్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి దండేసి దండాలు పెట్టి 'జై భీం' అని గట్టిగా నినదించి ఆ తర్వాత ఆయన్ను విస్మరిస్తున్నారు. అంబేద్కర్ ఆశయ వ్యతిరేకులు కూడా ఆ ఒక్కరోజు ఆయన్ను కొనియాడుతున్నారు. ఓవైపు మనువాద ఆధిపత్య శక్తులు అంబేద్కర్‌ను అంటరానివానిగా చూస్తే మరోవైపు దళితుల్లోని మెజార్టీగా ఉన్నవాళ్లు అంబేద్కర్ తమ కులం వాడిగా, ఇంకా దిగజార్చబడి ఉపకులం వాడిగా మార్చేస్తున్నారు. అంబేద్కర్ ఈ దేశం కోసం కన్నకలలు, చేసిన కృషిని పట్టించుకోవట్లేదు. ఆయన్ను అందరివాడిగా చూడటానికి అంగీకరించట్లేదు. కులం ఆధారంగానే చూస్తూ అవమానిస్తున్నారు. ఆరెస్సెస్ డీఎన్ఏతో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మత విద్వేషాలు పతాక స్థాయికి చేరాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో లెక్కల ప్రకారం మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015లో 2326మంది, 2016లో 2541 మంది, 2017లో 2714 మంది ,2018లో 2936 మంది దళిత మహిళలు లైంగికదాడులకు గురయ్యారు. ఒక్క 2024లోనే 50893 ఘటనలు జరిగాయి. ఏడాదికి వెయ్యి చొప్పున హత్యలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి తీసుకొచ్చిన ఎసీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నీరుగార్చబడుతున్నది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భూమి జాతీయకరణ జరగాలని, పరిశ్రమల్లో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని, కార్మికులకు కనీస వేతన చట్టం అమలుకావాలని 1948లోనే చెప్పారు. మహిళ స్త్రీ పురుష సమానత్వం కోరుతూ హిందూ కోడ్ బిల్లు తెచ్చారు. ఆ బిల్లు పార్లమెంటులో ఆనాటి కాంగ్రెస్ అంగీకరించకపోతే కేంద్ర కేబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేస బయటకొచ్చారు. 'కులం పునా దుల మీద ఒక జాతిని, ఒక నీతిని నిర్మించలేం. ముందు కులం పునాదులను కూకటి వేళ్లతో పెకిలించాలి' అన్నారు అంబేద్కర్. కులం పునాదులు హిందూ మతం లో, భూస్వా మ్య వ్యవస్థలో ఉన్నాయని ఆనాడే చెప్పారు. భారతదేశ ప్రజలకు బ్రాహ్మణిజం, క్యాపిటలిజం శత్రువు లుగా ఉంటాయని అప్పుడే ఉపదేశించారు. ఆయన రాసిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 నుండి 19వరకు కుల, మత, భాష, లింగ భేదం లేకుండా పౌరులందరికి సమాన హక్కులుం డాలని కోరారు. ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను, ఆర్టికల్ 21 తలెత్తుకొని ఆత్మగౌరవంతో బతకాలని , ఆర్టికల్ 25 నుండి 28 వరకు వ్యక్తిగత మత స్వేచ్ఛను రూపొందించారు. మతాన్ని, దేవుడిని రాజకీయాల్లోకి, పరిపాలనలోకి తేవడం దేశ సమైక్యతను దెబ్బతీస్తుందని నాడే హెచ్చరించారు. కానీ దేశాన్ని ఏలుతున్న బీజేపీ సరిగ్గా మతోన్మాద రాజకీయాలతో దేశభవిష్యత్తును నాశనం చేస్తున్నది. అంబేద్కర్ ఆశయవిరోధిగా ఉన్న ఆరెస్సెస్-బీజేపీ భావ ప్రకటన స్వేచ్ఛను హత్య చేస్తున్నది. నరేంద్ర ధబోల్కర్, గోవింద్ ఫన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేష్ వంటి మేధావులను పొట్టన పెట్టుకుంది. కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయకపోగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎనిమిది గంటల పనిని పన్నెండు గంటలకు పెంచింది. మహిళా సమానత్వం కోసం అంబేద్కర్ కృషి చేస్తే, నేటి బీజేపీ పాలన మహిళలపై క్రూరమైన హింసను పెంచి పోషిస్తున్నది. లైంగికదాడులు, హత్యలు, గ్యాంగ్ రేపులు, లైంగిక హింస ఈ కాలంలో 250 రెట్లు పెరిగినట్టు అనేక సర్వేలు వెల్లడించాయి. మైనార్టీలను టార్గెట్ చేసుకొని దౌర్జన్యాలు చేస్తూ వారిలో అభద్రతా భావాన్ని సృష్టిస్తున్నది. అందులో భాగమే వక్ఫ్ బిల్లు సవరణను తీసుకొచ్చి ఆమోదించింది. ఇది రాజ్యాంగ విరుద్ధ చర్య. వ్యక్తిగత మత స్వేచ్ఛను వ్యవస్థపై రుద్ది విద్వేషాలు, దాడులు పెంచి పోషిస్తున్నది. 77 ఏళ్ల స్వాతంత్రం తర్వాత కూడా కులవివక్ష ఒంటరానితనం కొనసాగడం దేశ మూఢత్వచాందస భావాల పుణ్యమే. ఆ భావాల్ని ప్రజలు తిప్పికొట్టాలి. అంబేద్కర్ ఆశయాలు సాధించా లనుకునే అభ్యుదయ ప్రగతిశీల అంబేద్కర్, పూలే భావజాలం కలిగినవారు, కమ్యూనిస్టులు ఐక్యంగా నేటి సరళీకరణ విధానాల దుష్ఫలితాలపై పోరాడాలి. అంబేద్కర్ ఆశించిన కుల రహిత సమాజాన్ని నేటితరం సాధించడానికి సమరశంఖం పూరించాలి. అదే అంబేద్కర్ మనమిచ్చే నిజమైన నివాళి.

## హరించని నిప్పురవ్వ అంబేద్కర్



ఆ రోజుల్లో వెయ్యిపాదాల్తో విలయతాండవం చేసింది కులతత్వం
అహంకార బీజాలతో అణచింది మతతత్వం
ఆత్మగౌరవం కోసం అహర్నిశలు
కష్టపడమన్నది అంబేద్కర్ తత్వం
అవహేళనలకు ఎదురెల్లి నిలబడమంది
ఆయన ధీరత్వం
విద్యనే ఆయధంగా మలచి అహంకారుల వెన్నులో వణుకు పుట్టించమంది
అయన వీరత్వం
బాబా సాహెబ్ కి అందలమెక్కే జ్ఞానమున్న ఆరుబయటే ఉండమన్నారు
నచ్చిన సంస్కృతాన్ని నడిమధ్యలోనే ఆపేసినారు
అంటరానివాడవని అడుగడుగునా అడ్డగించినారు
దాహనికి నీళ్ళడిగితే
మురికి గుంట చూపింది ఆ సంపన్న కులం
ఎడ్లబండెక్కితే బండిలో నుండి తోసింది
ఆనాడు అహంకార గళం
బోర్డుమీద రాస్తే ముంతలాన్ని మలినమవుతాయన్నది మనస్సులేని దళం
భోధించాడు భావితరాలకు దారిపాడు
సమీకరించాడు సంఘ చైతన్యం రగిలించినాడు
పోరాడాడు పోరాటస్ఫూర్తిని తగిలించినాడు
కులం పేరెత్తినోడికి తన కలంతో కదం తొక్కి హకులెన్నో రాసినాడు
సామాజిక బుగ్మతలను సాగనంపడానికి ఆయన చేసిన ఆలోచనలు మరువలేం
ఆర్థిక అసమానతలు నిర్మూలించడానికి ఆయన నింపిన ధైర్యాన్ని విడువలేం
రాజకీయ సాధికారిత కోసం
ఆయన వేసిన బాటలు వదలలేం
అంబేద్కరను తొక్కేద్దాం అనుకున్నారు
తలదన్నేలా లేచినాడు
మందలిద్దాం అనుకున్నారు
మండే జ్వాలాల వెలుగొందినాడు
తప్పిద్దాం అనుకున్నారు తారవలె ప్రకాశించినాడు
నొక్కేద్ధం అనుకున్నారు నోరెత్తి నిలిచినాడు
నేటికి తన చూపుడు వేలుతో దారులెన్నో చూపుతున్నాడు
దేశ ప్రజల గుండెల్లో నిత్యం నిలుస్తున్నాడు

## వక్ఫుబోర్డ్ సవరణ బిల్లు రద్దు చేసేంతవరకు మా పోరాటాలు ఆగవు.. సంయుక్త మసీద్ కమిటీ వెల్లడి.



**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్13( :** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రద్దు చేసేంతవరకు మా పోరాటాలు ఆగవని పట్టణంలోని మసీదు కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా రెండవ రోజు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమం జామియా మసీద్ అధ్యక్షతన జరిగింది. తదుపరి హిందూ ముస్లిం సోదరులతో నిరాహార దీక్ష కొనసాగడం జరిగింది. ఈ దీక్షలు 20వ తేదీ వరకు కొనసాగిస్తామని తెలిపారు. కొత్త సవరణ చట్టం వెనక్కి తీసుకునేంతవరకు పలు నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో పలు సంఘాల వారు సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుంది..డి.ఎస్.పి హేమంత్ కుమార్.



**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా ) :** రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందనీ డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ రక్తదాన శిబిరాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. కన్నా వెంకటేష్ చేసిన ఈ సేవలు ఎంతో మందికి స్ఫూర్తి కావాలని తెలిపారు. పోలీస్ శాఖ తరపున మా వంతు సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా ఉంటాయని తెలిపారు. అనంతరం కన్నా వెంకటేష్ మాట్లాడుతూ యువత సహకారంతో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 28 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. రక్తదాన శిబిరాలు ప్రతి సంవత్సరం పలుమార్లు నిర్వహిస్తున్నామని, రక్తదాన శిబిరానికి స్పందన రావడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గోపి కుమార్, కౌన్సిలర్ కేతా లోకేష్, డాక్టర్ నరసింహులు, చంద్రశేఖర్, నాగరాజు, జయప్రకాష్, ఉదయ్ కుమార్, నాగరాజు, విష్ణు, నరేంద్ర, శివయ్య, శంకర ,వీరప్ప పాల్గొన్నారు.

## బ్యాంక్ అప్పు తీసుకున్న తండ్రి మరణిస్తే.. ఆ అప్పు కొడుకు తీర్చాలా.. మన లా ఏమిచెబుతుందంటే

అప్పు తీర్చకముందే కొంతమంది హటాత్తుగా మరణిస్తున్నారు కూడా.. కనుక రుణం తీసుకున్న వ్యక్తి మరణించినప్పుడు.. అతని కుమారుడు లేదా పిల్లలు అతని రుణాన్ని తీర్చాలా? ఆ అప్పు ఎవరు చెల్లిస్తారనే ప్రశ్న తలెత్తుతుంది. ఇలాంటి అప్పు తీర్చేందుకు ఎవరు బాధ్యులు? ఇలాంటి కేసుల్లో బ్యాంకు డబ్బును ఎలా తిరిగి పొందుతుందో మీకు తెలుసా? గతంలో సుప్రీంకోర్టు 2001లో ఒక తీర్పు ఇచ్చింది. K. రాజమౌళి vs AVKN స్వామి కేసులో సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయం గురించి పూర్తి సమాచారం ఈ రోజు తెలుసుకుందాం..

రుణగ్రహీత రుణం చెల్లించకుండానే మరణిస్తే, ఆ అప్పు భారం పిల్లలపై పడుతుందా?



కొన్ని సందర్భాల్లో మాత్రమే తండ్రి అప్పు తీసుకుని.. దానిని తీర్చకముందే మరణిస్తే.. తండ్రి తీసుకున్న అప్పుని కొడుకు తీర్చాల్సి రావచ్చు. అయితే అది పూర్తిగా పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

భారతీయ వారసత్వ చట్టం 1925: ఈ వారసత్వ చట్టం ప్రకారం ఒక వ్యక్తి మరణించే సమయానికి అతను తీసుకున్న రుణం తిరిగి చెల్లించకపోతే.. అటువంటి సందర్భంలో బ్యాంకులు కొడుకు ఆస్తి నుంచి రుణాన్ని తిరిగి పొందుతాయి. అదనంగా.. %జూజ% సెక్షన్ 50 ప్రకారం వారసుడు తన తండ్రి రుణాన్ని తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉంది. అయితే తండ్రి నుండి ఆస్తిని వారసత్వంగా కొడుకు పొందినప్పుడు మాత్రమే ఇది వర్తిస్తుంది. వారసుడు అంటే కొడుక్కి.. మరణించిన తండ్రి నుంచి లేదా అతని పూర్వీకుల ఆస్తిని వారసత్వంగా పొందకపోతే.. అటువంటి సందర్భంలో ఆ అప్పు భారం కొడుకుపై పడదు. తండ్రి తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించమని కొడుకుని బ్యాంకులు బలవంతం చేయలేవు.

ఇండియన్ కాంట్రాక్ట్ చట్టం 1872 ప్రకారం.. ఏదైనా అప్పుకు చట్టపరమైన బాధ్యత ఒప్పందంలోకి ప్రవేశించిన వ్యక్తికి మాత్రమే వర్తిస్తుంది. అంటే తండ్రి తీసుకున్న రుణానికి కొడుకు ఏ విధంగానూ హామీదారుగా ఉండక పోతే.. తండ్రి తీసుకున్న అప్పుకి వ్యక్తిగతంగా కొడుకు బాధ్యత వహించడు. కొడుకు దేనికైనా హామీదారుగా ఉంటే.. అప్పుడు తండ్రి తీసుకున్న అప్పుని పూర్తిగా తీర్చాల్సిన బాధ్యత కొడుకుపై పడుతుంది.

అంతేకాదు సుప్రీంకోర్టు కె. రాజమౌళి vs AVKN స్వామి (2001) 5 SCC 37 కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం వారసుడు ఏదైనా ఆస్తిని వారసత్వంగా పొందకపోతే.. అప్పుడు కొడుకు తండ్రి అప్పుకు బాధ్యత వహించడని పేర్కొంది. హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆస్తి ఉమ్మడి కుటుంబానికి చెందినది అయితే బ్యాంక్ నుంచి తీసుకున్న రుణం సామాజిక లేదా కుటుంబ ప్రయోజనాల కోసం అయితే.. అటువంటి సందర్భాలలో వారసులు తమకు వారసత్వంగా వచ్చిన ఆస్తి నుంచి రుణాన్ని తిరిగి చెల్లించాలి.

సంక్షిప్తంగా తండ్రి తీసుకున్న రుణం తిరిగి చెల్లించడానికి కొడుకు వ్యక్తిగతంగా బాధ్యత వహించడు. అయితే తన తండ్రి నుంచి వారసత్వంగా పొందిన ఆస్తి ఉంటే మాత్రమే తండ్రి అప్పుకి కొడుకు బాధ్యత వహిస్తాడు. వారసత్వంగా ఏ ఆస్తి లేకపోతే.. అప్పుడు బ్యాంక్ నుంచి తీసుకున్న రుణం తిరిగి చెల్లించాల్సిన బాధ్యత కొడుక్కి ఉండదు.

## ఇంటర్మీడియేట్ ఫలితాలలో డా.బీ.ఆర్.అంబేడ్కర్ సెంటినరీ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కాట్రేణికోన, ఏప్రిల్ -13:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొత్తూరు గ్రామంలో గల డా.బీ.ఆర్.అంబేద్కర్ సెంటినరీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి మంచి ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ తెలిపారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో 94.40%, బైపీసీ లో 92.30%, ఎంపీసీలో కే.చరణ్ తేజ 982/1000 పి.వై.మణిచక్రం 955/1000, టి. ప్రదీప్ 954/1000, బైపీసీలో టి.సాయిచైతన్య 965/1000, పి. వనింద్ర 961/1000, జె.సంతోష్ 953/1000 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో 91.80%, బైపీసీలో 76.10%, ఎంపీసీ లో సిహెచ్, సంతోష్ 464/470, ఎం.సత్యనారాయణ 459/470, ఎం.వికాస్ 457/470 ఏ.ప్రశాంత్ 457/470, బైపీసీ లో జీ.జస్వంత్ 432/440, ఎం.హెచ్. వి. సాయి 418/440 ఎల్.స్వామి 410/440 సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. సమావేశంలో అధ్యాపకులు యు.వెంకటేశ్వరరావు, ఎల్.ధిల్లేశ్వరరావు, ఎం.రాజా, ఎన్.పెద్దిరాజు, పి.బాలాజీ, జి.జగదీష్, ఆర్.నాగశివ, అధ్యాపకేతర సిబ్బంది జీ .లక్ష్మీపతి ఎస్.వెంకటరమణ, శ్రీను పి .మనోజ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ...ఈ పేరు వినగానే మీకు ఏం గుర్తుకు వచ్చింది

అంబేద్కర్ ...ఈ పేరు వినగానే మీకు ఏం గుర్తుకు వచ్చింది!?

దళితులు , వారిపై జరిగిన అంటరానితనపు అమానుషం , దానికి వ్యతిరేకంగా జీవిత కాలం పోరాడిన ఒక మహానాయకుడు ... ఇంతే కదా ? కాని , అంబేద్కర్ అంత మాత్రమే కాదు .అంబేద్కర్ ఓ అద్భుతం ! అంబేద్కర్ ఓ పోలికంటూ లేని అనుపమానం ! డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ ... ఓ రణం మాత్రమే కాదు ... ప్రేరణం కూడా ! అదీ కేవలం దళితులకి మాత్రమే కాదు ... అన్ని కులాల వారికి ! అన్ని వర్గాల వారికి ! ఎక్కడున్న వారైనా సరే ... అందరికీ ! అంతటి విభిన్న కోణాల విశిష్ట వ్యక్తిత్వం మన రాజ్యాంగ నిర్మాతది ! అంబేద్కర్ అంటే దళితవాదం నుంచి బయటకి వచ్చి చూడాలి . అప్పుడే ఆయనెవరో మనకు పూర్తిగా తెలిసేది . మరీ ముఖ్యంగా అంబేద్కర్ మనకు అందించే ప్రేరణ కనిపించేది కూడా అప్పుడే ! ఒక అత్యంత పేద కుటుంబం ... అందులో పద్నాలుగురు పిల్లల్లో తానొకరు . పైగా అంటరానితనపు దారుణమైన సంకెళ్లు . అయినా అంబేద్కర్ రెక్కల్ని విధి విజృంభింపజేసిన తుఫానులేవీ విరిచేయలేకపోయాయి . ఆయన తన గ్రామంలోని దళిత వాడ నుంచి ఏకంగా లండన్ విశ్వవిద్యాలయాల వరకూ దీక్షతో దక్షతతో ఎదిగారు .

ఈనాటికీ అంబేద్కర్ ప్రతీ పేదవాడికి అందించే జీవిత సూత్రం దీక్షా , దక్షతలే ! పట్టుదలతో చదివితే జీవితంలో ఉత్తీర్ణులు కావొచ్చు ! బతుకు పరీక్షల్లో వందకు వంద మార్కులు తెచ్చుకోవచ్చు ! అంబేద్కర్ ను మొత్తం సమాజం ఏకమై అడ్డుకున్నా ఆయన దూసుకుపోయాడు . దానికి కారణం తీక్షణమైన మేధాస్సు , దానితో సాధించిన చదువు . మనం మహానేతలని తలుచుకునే గాంధీ , నెహ్రూల కంటే అంబేద్కర్ ఎన్నో డిగ్రీలు , పీజీలు , పీహెచ్ డీలు ఎక్కువగా చేశారు . ఆయన ఎకనమిక్స్ లో మహాపండితుడు . అయినా కూడా మనువాదులు నెహ్రూనే పండిత్ జీ అన్నారు గాని అంబేద్కర్ ని కాదు ! నిజానికి బహుశాస్త్ర పండితుడు అంబేద్కర్ !

ఇంకా అంబేద్కర్ నుంచి చదువుని అస్త్రంగా , శస్త్రంగా చేసుకుని జీవన రణరంగంలో గెలవటమే కాదు ... చాలా నేర్చుకోవచ్చు ! ఆయన రాసిన రాజ్యాంగం ఇవాళ్ల 146 కోట్ల ( తాజా ఐక్యరాజ్యసమితి డేటా యొక్క వరల్డ్‌మీటర్ వివరణ ఆధారంగా 2025 ఏప్రిల్ 6 నాటికి భారతదేశ ప్రస్తుత జనాభా 1,460,458,003 ) .పై ఉన్న భారతీయుల తల రాతల్ని నిర్దేశిస్తోంది ! అదీ విజయం అంటే ... ఆయన నుదుటన చిన్నప్పుడు చెడు రాత రాసిన సమాజానికి ... తాను చనిపోయేలోగా ఆయన సరికొత్త రాత రాశాడు !1947 వ సంవత్సరంలో బ్రిటిష్ వారు మనకు స్వాతంత్ర్యం ఇచ్చినట్లు 1940 -1950 మధ్యకాలంలో 60 కి పైగా దేశాలకు స్వాతంత్ర్యం ఇచ్చారు కాని ఈ,77 3/4 ఏళ్ళలో సుమారు 40 దేశాలు సైనిక తిరుగుబాట్లతో , అంతర్యుద్ధాలతో , ఆర్థిక వ్యవస్థ వైఫల్యాలతో కుప్పకూలిపోయినాయి .కొన్ని దేశాలయితే రెండు ముక్కలైపొయినాయి . చెకస్లోవేకియా అను దేశము చెక్ మరియు స్లోవేకియా అనే రెండు రిపబ్లిక్ లుగా విడిపోయింది . కాంగో అనే దేశము జైర్ మరియు కాంగో గా విడిపోయింది . సోమాలియా అనే ఆఫ్రికా దేశంలో ప్రజలు తిండిలేక లక్షమంది ఆకలి చావులకు గురి కాగా ప్రస్తుతానికి ఈ దేశము దొంగల దేశముగా మారిపోయింది . ఈ విధంగా భారత దేశం చుట్టు ఉన్న దేశాలు , భారతదేశంతో పాటు స్వాతంత్ర్యం తెచ్చుకున్న చాలా దేశాలు అస్తవ్యస్తంగా , అతలాకుతలం అయినాయి . కాని భారత దేశం ఎటువంటి సైనిక తిరుగుబాట్లు లేకుండా అంతర్యుద్ధం తలెత్తకుండా , మత రాజ్యంగ తయారు కాకుండా , రాచరిక వ్యవస్థ , నియంతృత్వం ఎర్పడకుండా ఒక మంచి మరియు శక్తివంత రాజ్యంగా ఎలా నిలబడగలిగింది అంటే ... పాకిస్తాన్ మాజి ప్రధాని జుల్ఫికర్ అలి భుట్టో మాటల్లో విందాము .. పాకిస్తాన్ లో సైనిక తిరుగుబాటు వలన పాకిస్తాన్ మాజి ప్రదానిని ఉరితీయడం జరిగింది . ఉరితీయడం కంటే ముందు జుల్ఫికర్ భుట్టో అన్న మాటలివి “ మొము పాకిస్తాన్ ను ఒక ప్రత్యేక దేశంగా పొందగలిగాము కాని పాకిస్తాన్ కు డా.బాబాసాహేబ్ అంబేద్కర్ వంటి దూర దృష్టి గల నాయకున్ని పోందలేకపోయాం కావున ఈ జుల్ఫికర్ భుట్టో పాకిస్తాన్ ప్రధానికి సైనిక తిరుగుబాటు చేసి ఉరితీస్తున్నారు “అని అన్నారు . కాని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ 75 ఏళ్ళలో దేశంలో ఒక్కసారి సైనిక తిరుగుబాటు జరగలేదు . ఈ దేశ పాలకులను ఉరితీయడం అసలు జరగలేదు . కారణం భారత దేశ రాజ్యంగము . ఆ రాజ్యాంగమును రాసిన రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహేబ్ అంబేద్కర్ గారు దూరదృష్టి మేధాసంపత్తికి గొప్పతనానికి నిదర్శనం

మనం ఏ పాకిస్తాన్ లానో అరాచకంలో కూరుకుపోలేదు . మనకు దేశంపైనా , వ్యవస్థపైనా , ఆ మాటకొస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపైన కూడా అసంతృప్తి వుండవచ్చు . కాని , ఆయన రాసిన ఆధునిక ప్రజాస్వామ్య వేదం ఎంత గొప్పదంటే ఇంత విశాలమైన , విస్తృమైన భారత ఉపఖండం 77 3/4 సంవత్సరాలు తరువాత కూడా దాని వల్లే భద్రంగా వుంది . ఇది రాసిన చేసిన రాజ్యాంగ రచయితని ఎలా సామాన్యుడు అనగలం ? రాజ్యాంగం లాంటి చారిత్రక అవసరం తీర్చిన అంబేద్కర్ నుంచి సామాన్యులు కఠోర శ్రమని నేర్చుకోవచ్చు . అంతటి మహత్తర కార్యం అంత గొప్పగా మరొకరెవరూ చేసి వుండేవారు కాదు ! అంతే కాదు , అంబేద్కర్ అంకిత భావం స్వాతంత్ర్యానికి ముందు , తరువాత కూడా అడుగడుగునా మనకు కనిపిస్తుంది !

ఇవాళ్ల మన ఇళ్లలో విద్యుత్ వెలుగులు గొప్పగా వెలిగిపోతున్నాయి . వాట్ని రాజేసింది . అంబేద్కరే ! ఇండియాలో గ్రిడ్ విధానంలో విద్యుత్ సరఫరా జరగటానికి , పవర్ సప్లై వ్యవస్థ ఏర్పడటానికి అంబేద్కర్ కృషి ఎంతో వుంది . ఆయన వల్లే దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్ , హీరాకుడ్ ప్రాజెక్ట్ లాంటి ఎన్నో పెద్ద పెద్ద కట్టడాలు సాకారమయ్యాయి . అంబేద్కర్ వల్లే భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఏర్పడింది . ఆయన వల్లే దేశంలోని కోట్లాది కార్మికులు క్షేమంగా వుంటున్నారు . ఆయన రూపొందించిన లేబర్ లాసే నేటీకి మన సమాజాన్ని నిర్దేశిస్తున్నాయి ! అంబేద్కర్ గురించి చెబుతూ పోతే గ్రంథాలు నిండిపోతాయి ... గ్రంథాలయాలు చోటు చాలక ఇరుకైపోతాయి .... కాని , ఒక్కటి మాత్రం నిజం ! అంబేద్కర్ ఓ ఉద్యమకారుడు కాదు ! ఆయనే ఓ మహోద్యమం ! ఎన్ని పార్శ్వాల్లో చూస్తే అన్ని విభిన్నత్వాలతో దర్శనమిస్తాడు ! అంత ప్రేరణ కూడా ఇస్తాడు !సూర్యుడు సహజంగా అయితే చెమటలు పట్టిస్తాడు . కాని , భక్తిగా మొక్కే వారికి భగవంతుడిలా కనిపిస్తాడు . తెలివిగా వాడుకునే వారికి సౌర విద్యుత్ లా పనికి వస్తాడు ! అంబేద్కర్ అలాంటి ఓ సూర్యుడే ! ఆయన దేవుడంటూ మొక్కే వారు చాలా మందే వుండొచ్చు ! లేదంటే ఆయన దేవుడని ప్రచారం చేసి ప్రసాదాలు మింగేసే వారూ వుండొచ్చు ! వాళ్లని పక్కన పెడదాం ...

## మండలంలోని అక్రమాలపై ఎస్సై షరీఫ్ ఉక్కుపాదం...





**దేవీపట్నం,ఏప్రిల్ 13** దేవీపట్నం మండలంలోని యస్.రామన్నపాలెం గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 2450రూపాయల నగదు,మూడు ద్విచక్ర వాహనాలు,రెండు కోడి ,కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నెలకోట గ్రామంలో దాడులు నిర్వహించి అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని 180 యంల్ 10బాటిల్స్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మండలంలోని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్" పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు టిడిపి మెంబర్షిప్ కార్డు లను అందజేయడం



**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా ) ఏప్రిల్13(** పట్టణం 05 వార్డ్ శివనగర్ శంకరాపురం 173 174 బూత్ పరిధిలో టిడిపి కుటుంబ సభ్యులకు %ఐణూ% మెంబర్షిప్ కార్డులను అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాళ్లపల్లి షరీఫ్ ఐ టీడీపీ ధర్మవరం పట్టణ అధ్యక్షులు చెలిమి శివరం 174 బూత్ కన్వీనర్ బాల మాలతి యూనిట్ ఇంచార్జ్ పుట్టపర్తి ప్రభాకర, తోట వాసుదేవ్, నబి రసూల్ , సుధాకర్ , పూల నరేష్ , పాల్గొనడం జరిగింది.

## శ్రీ సోమేశ్వర స్వామి రథోత్సవానికి హాజరైన రాయదుర్గం శాసనసభ సభ్యులు కాలువ శ్రీనివాసులు



**అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం ఏప్రిల్ 13** బొమ్మనహాళ్ మండలం కందినల్లి గ్రామ పరిధిలో ఆదివారం సాయంకాలము నందు శ్రీ విశ్వ స్వామి రథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం శాసనసభ్యులు శ్రీ కాలువ శ్రీనివాసు మరియు ఓబుళాపురం గ్రామానికి పెద్దదిక్కు శ్రీ అడ్వకేట్ ఓకే ఆర్ పంపపతి పాల్గొని ఆ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని రథాన్ని లాగారు

## ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు.. ప్రిన్సిపాల్ ప్రశాంతి.

**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా )** ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరములో 75 మంది విద్యార్థులకు గాను 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత కావడంతో 61 శాతం సాధించడం జరిగిందన్నారు. సీఈసీ గ్రూపులో ఎం. శాంతప్ప 863 మార్కులు, ఎమ్మెల్సీ గ్రూపులో ఎస్ మహమ్మద్ అయూబ్ 897 మార్కులు, ఎంపీసీలో ఎస్ ప్రశాంత్ కుమార్ 823 మార్కులు, సిరికల్చర్ గ్రూపులో ఏ. పురుషోత్తం821 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరములో 168 మందికి గాను 34 మంది ఉత్తీర్ణత సాధించి 20 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. ఎంపీసీ గ్రూపులో ఎస్. ఆరిఫ్ రహమాన్ మాలిక్ 446 మార్కులు, ఎమ్మెల్ టీ గ్రూపు నందు డి ఫరూక్ 453, ఈ టీ గ్రూపు నందు జి. వినోద్ 436 మార్కులు సంపాదించడం జరిగిందన్నారు. వీరందరికీ ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు. అనుతీర్ణులైన విద్యార్థులు అందరినీ కూడా మే నెలలో జరిగే సప్లమెంటరీ పరీక్షల్లో ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి ఉత్తీర్ణత అగునట్లు చర్యలు గైకొంటామని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...



**రంపచోడవరం, ఏప్రిల్ 13** రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1988-1989 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం రంపచోడవరం మండలం తాళ్లపాలెం గ్రామ సమీపంలోని పుష్పా షూటింగ్ స్పాట్ వద్ద ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. నిత్యం తమతమ పనులలో బిజీగా ఉండే వారు సుమారు 36 సంవత్సరాల తరువాత ఇలా కుటుంబ సభ్యులు తో కలుసుకోవడం చాలా ఆనందన్ని కలిగించిందని తెలిపారు. అలానే వారి ఇద్దరు స్నేహితులు నిరుపేదలుగా ఉండటంతో వారిని వెతికి పట్టుకొని మిత్రులు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వారి యొక్క జ్ఞాపకాలు ఆనందాలు సంతోషాలు బాధలు పంచుకోవడం .ఒక కుటుంబం గా కలిసిమెలిసి చిన్ననాటి నుండి పెరిగిన వాళ్ళు ఈనాడు వాళ్ళు ఒక పనుల్లో బిజీ అయిపోవడంతో ఆనాటి జ్ఞాపకాలు తలుచుకోవడం జరిగింది.

## రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్తె శుభకార్యములో దేవాంగ ప్రముఖులు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా :** రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ చంగల మహేష్ కుమార్తె నిక్షితార్త కార్యక్రమం నకు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ వూటుకూరి సుబ్రహ్మణ్యశ్వరస్వామి గారు, శ్రీ ఉమా రామలింగేశ్వర శ్రీనివాస నిత్య అన్నదాన దేవాంగ సత్రం ప్రధానకార్యదర్శి శ్రీ నక్కిన చిన్నవేంకటరాయుడు గారు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు శ్రీ బండారు ఆనంద్ ప్రసాద్ గారు, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కోశాధికారి శ్రీ కొండపల్లి పరమేశ్వర రావు గారు, కార్యదర్శి శ్రీ పృథ్వి రవిగారు, యువజన అధ్యక్షులు శ్రీ పులి రామచంద్ర గారు అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం కోశాధికారి శ్రీ అల్లక నమఃశివాయ పాల్గొన్నారు

## నాయుడుపేట శ్రీ పోలేరమ్మ జాతర కమిటీ నియామకం

### అధ్యక్షులుగా నానబాల సుబ్బారావు



**నాయుడుపేట టౌన్ ఏప్రిల్ 13 :** నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతర కమిటీని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం లు ప్రకటించారు. నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నాన బాల సుబ్బారావు అధ్యక్షులుగా మరో 5 మందిని కమిటీ సభ్యులను ప్రకటించారు.శనివారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన కుటుంబ సాధికార సభ్యుల సమావేశం సందర్భంగా మే నెల మొదటి వారంలో నాయుడుపేటలో జరుగునున్న శ్రీ పోలేరమ్మ జాతర కమిటీని వారు ప్రకటించారు.ఈ సందర్భంగా నానబాల సుబ్బారావు జాతర నిర్వహణకు తన వంతు సహకారంగా ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు.అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్,టి సుధాకర్ రెడ్డి, గాది రెడ్డి గోపి,బి ఎల్ శ్రీనివాసులు,వినుకొండ ధనంజయ పాల్గొన్నారు.



**నాయుడుపేట టౌన్ :** రేపు అనగా 14-04-2025 సోమవారం ఉదయం 8.00 గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య గారి ఆధ్వర్యంలో నాయుడుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరుగుతుంది. కావున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధం విభాగాలు నాయకులు , కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులను ఆహ్వానించడమైనది.

# సామాజిక మాధ్యమాల్లో పార్టీలు, కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

ధర్మవరం డిఎస్పీ శ్రీ బి. హేమంత్ కుమార్



**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా )** :సామాజిక మాధ్యమా లైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) మరియు ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అనుచిత, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెట్టేవారిపై మరియు పాజకీయంగాను... కులాలు మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు సుకుంటామని హెచ్చరించారు నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టడం... షేర్ చేయడం, అనుచిత/అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం వంటివి కూడా చట్టరీత్య నేరం. ఈ తరహా కార్యక లాపాలకు పాల్పడే వారిపై అనుక్షణం పోలీసు నిఘా ఉంచడమైనది. ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే గుర్తించి అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

# ధార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేడ్కర్

**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 13వ తేదీ** :డా. బాబా సాహెబ్ బిఆర్ అంబేడ్కర్ 134వ జయంతి( ఏప్రిల్ 14) ... భారత భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్నడా. దాదాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సమసమాజ స్థాపనకై దేశ ప్రజల కోసం బాబాసాహెబ్ చేసిన కృషిని గుర్తు చేసుకోవాల్సిన సందర్భం ఎంతైనా ఉంది

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘసంస్కర్త, ప్రజాసంత్ర వాది భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చరిత్రలో స్థిరపడిపోయిన ఈ బహుముఖ ప్రజ్ఞ పాట వాళ్ళ గురించి చర్చ నడవలేదు. 1927లో హిల్టన్ యంగ్ కమిషన్కు డా. అంబేద్కర్ ఇచ్చిన మహాజరు ఆధారంగానే బ్యాంక్ విధివిధానాలు రూపదిద్దుకున్నాయి. భారతీయ ద్రవ్యం ఆర్థిక సమస్యలపై ఏర్పడ్డ రాయల్ కమిషన్ అంబేద్కర్ రాసిన రూపాయి సమస్యలు పుట్టుక పరిష్కారం అన్న గ్రంథంతో తీవ్రంగా ప్రభావితమైనది. 19 34 భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం వచ్చింది 19 42 = 46 మధ్యకాలంలో వైస్రాయ్ మం త్రీ మండల్లో ఆయన కార్మిక నీటిపారుదల విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. కేంద్ర జనవణుల సంఘం దేశంలో విద్యుత్ ఉత్పత్తి అవసరమైన మౌలిక వనరులు సమకూర్చడానికి ఉద్దేశించిన కేంద్ర సాంకేతిక విద్యుత్ బోర్డుకు కూడా ఆయనే ఆధ్యుడు డా అంబేద్కర్ జీవితాన్ని కృషిని అధ్యయనం చేసిన వారికి కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం అవుతాయి. ఆయన దృక్పథం అందరికీ సమాన హక్కులు కోరుతుంది. రాజ్యాంగ పరిషత్తుల్లో తన చివరి ప్రసంగంలో తన ఆలోచనను మరింత విపులేకరించారు. మనం సాధించిన రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా మార్చాల్సిన అవసరం ఉంది. పునాదిలో సామాజిక ప్రజాస్వామ్యం లేనిదే రాజకీయ ప్రజాస్వామ్యం మనుగుడా సాగించే జాలదు అన్నారు. ప్రధమ న్యాయశాఖ మంత్రిగా మహిళా హక్కులకు చట్టబద్ధ చేయడానికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రి కాకముందే మహిళా ఉద్ధరణ కోసం పని ప్రారంభించారు. లోధి యాన్ కమిషన్ 1932లో విచారణలోను 1933 34 లో ఏర్పాటైన జాయింట్



సెలక్షన్ కమిటీ ముందు మహిళా హక్కుల కోసం వాదించారు. దాని ఫలితంగానే 1935 భారత ప్రభుత్వం చట్టంలో తొలిసారి మహిళలకు ఓటు హక్కు కల్పించింది. రాజ్యాంగ ముసాయిదాలో కూడా 14 16 అధికరణల ద్వారా మహిళలకు పౌరహక్కుల దాఖలు పరచడంతో పాటు కన్యాశుల్కానికి స్వస్తి చెప్పడంలో ఆయనదే ప్రధాన పాత్ర స్వాతంత్రానికి ముందే మంత్రివర్గంలో చేరమని డా. అంబేద్కర్ను నెహ్రూ ఆహ్వానించారు. ఆనాటి హిందూ చట్టం గురించి ఉన్న వేర్వేరు వ్యాఖ్యానాలను క్రోడీకరించి ఒకే చట్టాన్ని దేశం ముందు ఉంచి క్రమంలో డా. అంబేద్కర్ హిందూ స్మృతిని ప్రతిపాదించారు. విప్లవాత్మకమైన ఈ చట్టం మహిళలకు సమాన హక్కులు కల్పి కల్పించడంతోపాటు కుల పరమైన వ్యత్యాసాలకు తావు లేకుండా చేసింది. బి ఎన్ రావు కమిటీ ప్రతిపాదించిన ముసాయిదాను పరిశీలించిన ఆయన అనేక ముఖ్యమైన సవరణలతో హిందూ స్మృతి బిల్లును ప్రతిపాదించారు. దీనితో మొదటిసారిగా వితంతువులు కూతుళ్లు కొడుకులతోపాటు తండ్రి ఆస్తిలో సమాన హక్కుదారులు అయ్యారు.

గ్రహించలేదా భర్తలు నిర్లక్ష్యం చేయడం కారణంగా భార్యలకు విడాకులు తీసుకున్న హక్కు దక్కింది. అత్తా రెండో భార్యను పెళ్లాడాన్ని నిషేధించింది. వేరువేరు కులాలకు చెందిన స్త్రీ పురుషులు హిందూ చట్టం కింద వివాహం ఆడే అవకాశం వచ్చింది. 19 49 లో అప్పటికే అఖిల భారత హిందూ స్మృతి వ్యతిరేక కమిటీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా పని ప్రారంభించింది. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ఆర్ఎస్ఎస్ ఢిల్లీలో భారీ భారంగా సభ నిర్వహించింది. 1950 51 మధ్యకాలంలో డాక్టర్ అంబేద్కర్ నెహ్రూలు హిందూ స్మృతిని పార్లమెంట్లో ఆమోదింప చేయడం కోసం ప్రయత్నించారు. కానీ నిలువెత్తు ప్రతిఘటనలతో బిల్లును పక్కన పెట్టాల్సి వచ్చింది. ఇందుకు నిరసన డాక్టర్ అంబేద్కర్ మంత్రిమండలికి రాజీనామా చేశారు. బహుళ భారత దేశ చరిత్రలోనే మహిళలకు హక్కులు కల్పించాలన్న డిమాండ్తో కేంద్ర మంత్రి రాజీనామా చేయడం ఇదే తొలి సంఘటన, తొలి సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించిన నెహ్రూ హిందూ స్మృతి ముసాయిదాను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఒకే చట్టంగా కాక హిందూ వివాహ చట్టం దత్తత చట్టం పేర్లతో వివిధ భాగాలుగా ప్రవేశపెట్టారు. వీటిని మహిళా సభ్యులతో పాటు వివన్ గాడ్గిల్ పండిట్ కజ్రు వంటి సభ్యులు సమర్పించారు. తరువాత సంస్కరణవాదులు మితవాదులు అనివార్యంగా బలపరిచిన పరిస్థితి వచ్చింది. ఈ బిల్లులు 1955 56 లో చట్టాల రూపం దాల్చాయి అనంతరం కొంత కాలానికి డా. అంబేద్కర్ కారధరం చేశారు. ఆయనకు సంతాపం ప్రకటిస్తూ నెహ్రూ " హిందూ సమాజంలోని అన్ని రకాల అణిచి వేతలతో కూడిన లక్షణాలపై తిరుగుబాటు ప్రకటించిన వ్యక్తిగా డా. అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారు. అంతే కాదు హిందూ స్మృతికి సంబంధించి ఆయన ప్రదర్శిం చిన ఆసక్తి ఎదుర్కొన్న ఇబ్బందులు దృష్ట్యా కూడా ఆయ న చరిత్రలో నిలిచిపోతారు. ఆయన జీవించి ఉండగానే ఆయన ప్రతిపాదించిన సంస్కరణల్లో అనేకం ఆయన ప్ర తిపాదించిన రూపంలో కాకపోయినా వివిధ భాగాలుగా చట్టం రూపం తీసుకోవడం సంతోష కరమని ప్రకటిం చారు అంబేద్కర్ అందరివాడు యుగపురుషుడు "" భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతికి శుభాకాంక్షలు

# గూడూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం

పెడన ఎమ్మెల్యే కాగిత

**ఏప్రిల్ 13)** : పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...గోశాలలో వంద గోవులు చనిపోయాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ప్రచారంలో వాస్తవం లేదన్నారు.మత విద్వేషాలను సృష్టించేందుకు ఆయన కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే కాగిత ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవతలతో సమానంగా కొలిచే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కాగిత ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలో ఆవుల సంరక్షణను 260 మంది ఉద్యోగులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.గత వైఎస్సార్సీపీ హయాంతో పోల్చుకుంటే ప్రస్తుతం అక్కడ అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేశారన్నారు . తాను నాస్తికుడని ప్రకటిం చు కున్న భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న ప్పుడు తిరుమలలో అనేక అవినీతి, అక్రమాలు, దోపిడీలు జరిగాయని ఎమ్మెల్యే ఆరోపించారు.రాష్ట్రంలో ఐదేళ్లు హైందవ ధర్మాన్ని భ్రష్టుపట్టించారని క్షేపించారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడులు జరగడమే కాకుండా, రథాలను దగ్ధం చేశారని చెప్పారు. భక్తులకు నాసిరకం ప్రసాదాలను పంపిణీ చేశారని విమర్శించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్? కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.ఈ



కార్యక్రమంలో గూడూరు మండల డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి నాయుడు, కట్టా మునేశ్వరరావు టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం ఆర్ సి ఎం చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం



**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 13వ తేదీప్రతినిధి** : ప్రపంచమంతా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే అత్యంత ప్రముఖమైన రోజుల్లో మట్టల ఆదివారం ఒకటి దీనిని ఫామ్ సండే అని కూడా పిలుస్తారు. శ్రమల కాలం ( లేంటే డేస్ ) లో ఈ ఫామ్ సండే వస్తుంది, సరిగ్గా ఏ స్టార్ కి వారం ముందు దీన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఈ మట్టల ఆదివారం ఏప్రిల్ 13వ తేదీన వచ్చింది. ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేకమైన ప్రార్థనలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవుని గురించి సంఘస్తులు, చిన్నపిల్లలతో వీధులలో తిరుగుతూ, దేవుని గురించి పాటలు పాడుతూ, వాక్యము చెబుతూ సంతోషంగా ప్రార్థన చేశారు, సీయోను నివాసులారా బహుగా సంతోషించుడి ఎరుషలేము నివాసులారా ఉల్లాసంగా ఉండడి నీతిపరుడు రక్షణ కలవాడు నీ కొరకు గాడిదను గాడిద పిల్లలపై నీ కొరకు వచ్చుచున్నాడు అనే మాట నెరవేర్చిన సందర్భంగా ఈ కార్యక్రమంలో సంఘస్తులు స్త్రీలు పిల్లలు పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# లూథరన్ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం





**యర్రగొండపాలెం,ఏప్రిల్ 1** : తెలుగు లూథరన్ చర్చిలో
పాస్టర్ సుజనా రావు ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు ఈ సందర్భంగా దేవుని గురించి సంఘస్తులు,చిన్న పిల్లలతో వీధులలో తిరుగుతా,దేవుని గురించి పాటలు పాడుతూ, వాక్యము చెబుతూ, సంతోషంగా ప్రార్థనలు చేశారు. సీయోను నివాసులారా బహుగా సంతోషించుడి,యెరూషలేము నివాసులారా ఉల్లాసంగా ఉండుడి నీతిపరుడు రక్షణ గలవాడు నీ కొరకు గాడిదను,గాడిద పిల్లలపై నీ కొరకు వచ్చుచున్నాడు అనే మాట నెరవేర్చిన సందర్భంగా ఈ కార్యక్రమములో సంఘస్తులు స్త్రీలు,పిల్లలు పెద్దలు అందురూ పాల్గొన్నారు.

# 14 న సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం..."రద్దు

జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్



**పుట్టపర్తి,( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్13** 14 న డా. బి ఆర్ అంబేద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సంధర్భంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపియస్ ఒక ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాస లతో జిల్లా పోలీస్ కార్యాలయానికి ఫిర్యాదులు అందజేసేందుకు ఎవరు రావొద్దని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదు దారులు ఈ విషయాన్ని గమ నిం చగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం..

# రేపు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీ కోసం' కార్యక్రమానికి శెలవు



**అమలాపురంఏప్రిల్,13** : రేపు అనగా 14వ తేదీ సోమవారం భారత రాజ్యాంగ పితామహుడు, సమ సమాజ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవుగా ప్రకటిం చడం తో..ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీ కోసం' కార్య క్రమాన్ని నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ముగ్గురు మహిళలు మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించింది

శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలం ధనపురం క్రాస్ రోడ్డు వద్ద హైవేపై ఆటోను మరో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించింది

వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధనపురం,(శ్రీ సత్య సాయి జిల్లా ) ఏప్రిల్ 13**:గాయాల పాలైన మరో ఆరుగురికి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలని వైద్యాధికారుల్ని ఆదేశించానుకోటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరగడం దురదృష్టకరంమృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందిమృతుల కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com